కర్నూలు | నంద్యాల వార్త
27 జనవరి 2023 | శుక్రవారం | పేజీలు 4

# తిప్పాయపల్లిలో పర్యటించిన చినజీయర్‌స్వామి

**- భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న చినజీయర్‌స్వామి**



**ఓర్వకల్, జనవరి26, ప్రభాతవార్త ;** మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో భూమిపూజ కార్యక్రమంలో చినజీయర్‌స్వామి, ఐఏఎస్ మురళీధర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆలయ నిర్మాణ కర్త రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. చిన్నజీయర్‌స్వామి మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిభావంతో ఆధ్యాత్మికతతో మెలగాలని కోరారు. మనుషులందరూ ఒక్కటే, కులాలు, మతాలు వేరు అనే భావన లేకుండా ప్రతి గ్రామంలో అందరూ సమానంగా ఉండాలని, ఐక్యంగా జీవించాలన్ననరు. ఆధ్యాత్మికతతో మెలగాలని కోరారు. గ్రాంలో ఈ ఆలయ నిర్మాణ తలపెట్టిన రామ్మోహన్‌రెడ్డికి ఆశీస్సులు అందించారు. గ్రామాల్లో పచ్చని పాడిపంటలతో కళకళ్లాడాలని,ప్రపకృతి సహకరించాలంటే దైవభక్తి మంచి మనసుతో గ్రామాలు ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. భక్తి అంటే ముక్తి కాదు ప్రతిఒక్కరు దైవానికి దాసుడై దైవానుగ్రహం కోసం ఆ పరమాత్ముడికి ప్రణమిల్లాలని, గ్రామంలో మంచి కార్యం కోసం పెద్ద మనసుతో స్వామివారి ఆలయ నిర్మాణానిక అడుగులు పడేలా చేసిన రామ్మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు శిలాన్యాస ప్రారంభోత్సవానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు.




## ప్రతిఒక్కరికి అభివృద్ధి

# ఫలాలు అందుతున్నాయి

- జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టరు





74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నంద్యాల జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం సాయిధ బలగాల కవాతు నిర్వహించగా మైదానంలో పెరేడ్ వాహనంపై గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పరిషత్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే తోగూరు అర్థర్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి,జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు వీక్షించడానికి జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. నంద్యాల జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులైన ఉయ్యలవాడ నరసింహారెడ్డి, వడ్డె ఒబన్న, ఖాదర బాదర నరసింహారావు, బొల్లవరపు వెంకటసుబ్బారెడ్డిల సంతతికి జిల్లా కలెక్టరు శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.




జిల్లా కలెక్టరు నంద్యాల జిల్లా ప్రగతిని గురించి సందేశమిచ్చారు. రైతు భరోసా కింద మొదటి విడతగా 2,41,000 మంది రైతు కుటుంబాలకు రూ.344 కోట్లు బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న అమ్మఒడి కింద రూ.224 కోట్లు, విద్యాదీవెన కింద రూ.104 కోట్లు వారి వారి బ్యాంకుల ఖాతాల్లో జమచేశామనా న్నరు. జిల్లాలో 259 జగనన్న లేఅవుట్‌లలో 49,170 గృహాలు మంజూరు చేశామని ఒక్కొక్క ఇంటికి రూ.1.80 లక్షలు ఖర్చుచేశామన్నారు. రబీలో కెసి కెనాల్ కింద 90,240 ఎకరాలకు ఎస్ఆర్‌బిసి కింద 1.20 లక్షల ఎకరాలకు, తెలుగు గంగ కింద 84,400 ఎకరాలకు, సిద్దాపురం కింద 5 వేల ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. వైయర్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 338 కోట్ల రూపాయలు ఖర్చుచేశామన్నారు. ఆర్ఎఆర్ఎస్ ప్రాంగణంలో 50 ఎకరాల విస్తీర్ణంలో 475 కోట్ల రూపాయల ఖర్చుతో నూతన మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి 3,245 మందికి భూ హక్కు పత్రాలు పంపిణి చేశామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.56 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. 5,360 మందికి 1674 పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతనిధులు పాల్గొన్నారు.

నంద్యాల, ప్రభాతవార్తః




# రాష్ట్ర ప్రగతికి బాధ్యతగా కృషి..!

- పరేడ్ మైదానంలో 74 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా కు గౌరవ వందనం చేసిన కలెక్టర్ , ఎస్పీ
- అలరించిన శకటాల ప్రదర్శన.. ఆకట్టుకున్న పోలీస్ పరేడ్



రాష్ట్ర ప్రగతికి మన వంతు బాధ్యతగా కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. దేశ భవిషత్ మరింత ఉజ్వలంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఘనంగా జరిగిన 74 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ జాతీయ జెండా కు గౌరవ వందనం చేశారు. పరిశీలన వాహనం పై నుండి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సబ్యులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు శాలువాలతో సత్కరించారు.ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల సిబ్బందికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ప్రశంసాపత్రాలు అందజేశారు. రిపబ్లిక్‌డే సందర్భంగా ర్ట్రాష ప్రభుత్వం కర్నూలు జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్ వివరించారు.

కర్నూలు, ప్రభాతవార్త :









మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించాలన్న సంకల్పంతో మన ముఖ్య మంత్రి గారు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.దేశంలోనే కాక ప్రపంచంలో మరెక్కడా లేని ఈ వ్యవస్థ ద్వారా గ్రామ పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం నాంది పలికి ప్రభుత్వ పాలనను నేరుగా ప్రజల గడప వద్దకు తీసికెళ్లడం జరుగుతోంది.ప్రతి 2 వేల మందికి 12 మంది శాశ్వత ఉద్యోగులతో జిల్లాలో 672 గ్రామ మరియు వార్డు సచివాలయాల ద్వారా 5 వేల 456 మంది సచివాలయ ఉద్యోగులు, ప్రతి 50కుటుంబాలకు ఒక్కరు చొప్పున 10 వేల 12 మంది వాలంటీర్లు ప్రజలకు సేవలందిస్తున్నారు. మునుపటిలా ప్రజలు మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా గ్రామస్థాయిలో ప్రజల ముంగిటనే, నిర్థిష్ట వ్యవధిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారు.గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెన్షన్లు, ఇంటిపట్టాలు, ఆరోగ్యశ్రీ కార్డు, బియ్యం కార్డు, ఇన్కం సర్టిఫికెట్, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, 1బి, కంప్యూటరైజ్డ్ అడంగల్, ఇసుక బుకింగ్ వంటి 535 రకాల పౌర సేవలను అందించడం జరుగుతోంది.గ్రామ,వార్డు సచివాలయాలు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు మన జిల్లాలో దాదాపు 23 లక్షల పౌర సేవలను అందించడం జరిగింది.సేవలతో పాటు 71 సచివాలయాల ద్వారా ఆధార్ సేవలు కూడ అందించడం జరుగుతోంది. ఇప్పటి వరకు 86 వేల 879 మందికి ఆధార్ సేవలను అందించాం.గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందచేయడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించడం జరుగుతోంది.

• వివరాలు 2లో

## వెల్దుర్తి పరిసర కొండల్లో లభ్యమైన.. కళేబరం చిరుతపులిదే..!



**వెల్దుర్తి,జనవరి26,ప్రభాతవార్త :** వెల్దుర్తి పరిసర కొండల్లో లభ్యమైన కళేబరం చిరుతపులిదే అని కర్నూలు జిల్లా అటవీశాఖాధికారి పి.శివశంకర్‌రెడ్డి అన్నారు.బుధవారం సాయంత్రం గొర్రెల కాపరుల ద్వార సమాచారం అందుకున్న పారెస్టు,పోలీసు అధికారులు రాత్రి పొద్దుపోయే వరకు అక్కడకు చేరుకొని ఇది చిరుతపులి కళేబరం అవునా కాదా అనే సంశయంలో ఉన్నారు.గురువారం ఫారెస్టు జిల్లా అధికారులు,వెటర్నరీ అధికారులు ఆ కళేబరాన్ని చూసి చిరుతపులిదే నని గుర్తించి పోస్టుమార్టం నిర్వహించారు. ఎప్పుడు చిరుతపులి ఈ ప్రాంతంలో తిరిగిన ఆనవాళ్లు లేవన్నారు.దాదాపు నెలకిందట ఈ పులి చనిపోయి ఉంటుందని అటవీ జంతువులు పీక్కుతిని ఉంటాయన్నారు.ఈ చిరుతపులి మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు విచారణ చేపట్టారు.పోస్టుమార్టం పూర్తయ్యాక అటవీ పరిధిలోనే దహన కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో క్రూర జంతువుల ఎన్‌జిఓ ప్రతినిధి శ్రీధర్,కర్నూలు రేంజ్ ఆఫీసర్ సూర్యచంద్రరాజు,డిఆర్ఓ పీరయ్య,వెటర్నరీ డాక్టర్ శాంతలత,బీట్ ఆఫీసర్లు అబ్దుల్‌కలాం,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి26,ప్రభాతవార్త :**
శ్రీశైలమహాపుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి మాసం 11 వ తేది నుండి 21 వ తేది వరకు 10 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో అయా ఏర్పాట్లపై శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న తమ సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసారు.ఈక్రమంలోనే దేవస్థానం వైద్యశాల,సామాన్లు భద్రపరచుగది తదితర వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ అయా విబాగాల పరిదిలోని అదికారులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ద కనబరచి పనులు సకాలంలో పూర్తి అయ్యేలాగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సహయ కార్య నిర్వహణాదికారి యమ్.ఫణిధరప్రసాద్, ఈఈ రామకృష్ణ,డిఈఈ చంద్రశేఖర్ శాస్త్రి, పిఆర్ఓ టి.శ్రీనివాసరావు,ఏఈ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నారా లోకేశ్‌తో కలిసి తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**- యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తిరుమల వెంకటేశ్వరస్వామిని కోరుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్,జనవరి26, ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పేరుతో శుక్రవారం చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని గురువారం కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని నారా లోకేశ్‌తోపాటు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిలు దర్శించు కుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,నిరుద్యోగ సమస్యలు,పెరిగిన నిత్యవసర ధరలు, ఆర్టీసీ,విద్యుత్ చార్జీల పెంపు,తదితర పన్నుల పెంపుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు చేపడుతున్న యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.



# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు



- రాజ్యాంగం అమలైన రోజు
- జిల్లా కేంద్రంలో చూడముచ్చటైన వేడుకలు

**నంద్యాల క్రైం, జనవరి 26, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం లో ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు నిర్వహించాయి. ముందుగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎ ఎస్పీ రమణ, డిఎస్పీలతో కలిసి ఆ కార్యాలయంలో జెండా అవిష్కరణ గావించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లాకలెక్టరు మనజీర్‌జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులుతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. మనదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావడానికి కారకులైన స్వాతంత్ర సమరయోధుల గురించి వివరించారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఎస్పీ, కలెక్టర్లు ప్రతే ్యక వాహనంలోబయలుదేరి ప్యారడైజ్‌ను వీక్షించారు. ఈపోలీస్ కవాతులో ఎఆర్ పోలీసులు, సివిల్ పోలీసులు, హోంగార్డు, ఫైర్ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల వారిని సన్మానించారు. విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మరికొందరు సిఐలకు, కలెక్టరు, ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శించిన శకటాలను జాతీయభావం పెంపొందించేందుకు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపాల్లో అహ్వానితులను ఎంతగానో అలరించాయి. ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి,నందికోట్కూరు ఎమ్మెల్యే అర్థర్, జడ్పీచైర్మన్ పాపిరెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డీఎస్పీ మారుతీరావు, సిఐలు, ఎస్ఐలు పోలీసులు పాల్గొన్నారు.



## సరస్వతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి26,ప్రభాతవార్త**
వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకోని శ్రీశైలందేవస్థానం తరుపున కొలనుబారతి క్షేత్రంలో వెలసియున్న శ్రీసరస్వతి అమ్మవారికి శ్రీశైలం దేవస్థానం నుండి ఆనవాయితీగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.కాగా అర్చకస్వాములు మంత్రోచ్చారణతో సంప్రదాయబద్దంగా నందికోట్కూరు శాసన సభ్యులు టి.ఆర్దర్,శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,దేవస్థానం సిబ్బంది,కొలనుబారతి ఈఓ మోహన్ సంయుక్తంగా అమ్మవారికి ఎట్టు వస్త్రాలు,పసుపు,కుంకుమ,గాజులు,పలురకాల పుష్పాలు,ఫలాలు కూడా సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఈఓ లవన్న మాట్లడుతూ మన దేవతా సమూహంలో సరస్వతి దేవి విధ్యాదిదేవతగా చెప్పబడుతోందిన్నారు.అందుకే అక్షరబ్యాస సమయంలో విద్యాసిద్ది కోసం సరస్వతిదేవిని పూజించడం సంప్రదాయమైందన్నారు.ఈ సమర్పణ కార్యక్రమంలో ఎం.సత్యానారయణశర్మ, ముఖ్య అర్చక అమ్మవారి ఆలయము,శివకుమార్ స్వామి అర్చక,మధు శంకర్ పరిచారక తదితర సిబ్బంది పాల్గోన్నారు.



# రాష్ట్ర ప్రగతికి బాధ్యతగా కృషి..!

**తరువాయి..** గ్రామ సచివాలయాలకు 458 శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టగా ఇందులో 135 సచివాలయ భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన భవన నిర్మాణాలు వివిధ దశల్లోఉన్నాయి. విత్తు నుండి విక్రయం దాకా రైతుకు అవసరమయ్యే అన్ని రకాల సేవలను గ్రామంలోనే అందించే విధంగా జిల్లాలో 466 వైస్సార్ రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటి ద్వారా రైతుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయడంతోపాటు పంట సాగు పై సలహాలందించడం, ఈ పంట నమోదు తదితర సేవలు అందించడం జరుగుతోంది.రైతు భరోసా కేంద్రాలకు 447 శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టగా ఇందులో 74 రైతు భరోసా కేంద్రాల భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన భవన నిర్మాణాలు వివిధ దశల్లోఉన్నాయి. ప్రతి ఆర్బీకే పరిధిలో రైతులకు బహుళప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం 145 గోడౌన్లను మంజూరు చేసింది, వీటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం.

రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది.రైతన్నలకు పంట వేసే సమయంలో అండగా ఉండేందుకు వైఎస్సార్ రైతు భరోసా మరియు పిఎం కిసాన్ పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రెండవ విడతగా 5.47 లక్షల మంది రైతులకు 317 కోట్ల రూపాయల పెట్టుబడి సాయాన్ని రైతన్నల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది.వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు పథకం కింద లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు ప్రభుత్వమే వడ్డీ ని భరిస్తోంది. ఇందులో భాగంగా 2021 ఖరీఫ్, రబీలకు సంబంధించి జిల్లాలో లక్షకు పైగా రైతులకు 22 కోట్ల 44 లక్షల రూపాయల వడ్డీని వారి ఖాతాలకు జమ చేయడం జరిగింది.

నిరుపేద పిల్లల చదువులకు, విద్యార్థులకు బంగారు భవిత కోసం ముఖ్యమంత్రి 'జగనన్న అమ్మ ఒడి' పథకం ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నారు.ఈ పథకం కింద ఏడాదికి 2 లక్షలకు పైగా విద్యార్థుల తల్లులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున మూడేళ్లలో 1080 కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది.మన బడి నాడు–నేడుప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచేందుకు చేపట్టిన మన బడి నాడు – నేడు కార్యక్రమం కింద మొదటి దశలో 594 ప్రభుత్వ పాఠశాలల్లో 166 కోట్ల రూపాయలతో మౌలికసదుపాయాలను కల్పించడం జరిగింది.రెండవ దశలో 1061 పాఠశాలల్లో 499 కోట్ల రూపాయలతో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు,కిచెన్ షెడ్లు, మౌలిక సదుపాయాలను కల్పించే పనులు పురోగతిలో ఉన్నాయి.నీటిసరఫరాతో టాయ్ లెట్ల నిర్మాణాలు, ఇతర మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతోంది. జగనన్న విద్యా కానుక పథకం కింద ఈ ఏడాది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2 లక్షల 84 వేల 712 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందించడం జరిగింది.ఒక్కో కిట్లో స్కూలు బ్యాగు, 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సు, టెక్స్ట్ బుక్స్, ఇంగ్లిష్ డిక్షనరీని 13అందించడం జరుగుతుంది. పేద ప్రజలకు కార్పొరేట్ తరహా ఉచిత వైద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం. వైద్యం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేస్తూ ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు వైద్యం ఖర్చులను ప్రభుత్వం భరిస్తోంది.ప్రభుత్వం ఈ పథకం ద్వారా 3255 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తోంది. రాష్ట్రం వెలుపల హైదరాబాదు, బెంగళూరు, చెన్నై రాష్ట్రాలలో కూడా ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్సలను అనుమతించడం జరుగుతోంది. జిల్లాలో 88 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులలో వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతోంది. జిల్లాలో గత ఏడాది 1.64 లక్షల మందికి 347 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరిగింది. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం ద్వారా చికిత్స తర్వాత వ్యక్తి కోలుకునే సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రోజుకు 225 రూపాయల చొప్పున గరిష్టంగా నెలకు రూ.5 వేల వరకు అందించడం జరుగుతోంది.ఇప్పటి వరకు జిల్లాలో 65 వేల మందికి 33 కోట్ల రూపాయలను అందించడం జరిగింది. ఆస్పత్రుల అభివృద్ధిరాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆదోనిలో 500 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేసేలా పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ బార్గవ్ తేజ్, అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ గారు,జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ లు ప్రసాద్, నాగబాబు , డిఆర్ఓ నాగేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

**కౌతాళం, జనవరి26, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన లక్ష్మీ నరసింహస్వామి (ఈరన్న) టీడీపీ రాష్ట్ర నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టీడీపీ నాయకులు, టీడీపీ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు పాలకుర్తి దివాకర్‌రెడ్డి సమక్షంలో గురువారం పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించేవరకు, ఈ పిచ్చి తుగ్లక్ జగన్‌రెడ్డిని అవలంబించిన ప్రజా, రైతు, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను యువగళం పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. 400 రోజులు, 4000 కి.మీ. పాదయాత్ర చేపటట్టం జరిగిందన్నారు. ఈ పాదయాత్రలో ఎలాంటి దుష్టశక్తులు ప్రవేశించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వామివారి ఆశీస్సు లు నారా లోకేష్‌బాబుకు ఎల్లప్పుడూ ఉండాలని పూజలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు దుష్టపాలనకు చరమగీతం పాడి, ప్రజాప్రభుత్వం వస్తుందని టీడీపీ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు పాలకుర్తి దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, మాజీ ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ బాపురం శివమోహన్‌రెడ్డి, జిల్లా రైతుకార్యదర్శి వెంకటపతిరాజు, బీసీ సెల్ నాయకులు కురుగోడప్ప, రమేష్‌గౌడ్, హాల్వి మల్లప్ప, మౌలా, ఎరిగేరి బసవరాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, ఉరుకుంద సురేంద్ర, మైనార్టీ నాయకులు రహమాన్, డాక్టర రాజానంద్, రౌదూరు బుడదొడ్డి, బదినేహాల్ ఉమేష్, గొట్టయ్య, కావలి ఈరప్ప, వడ్డే ఉసేని, ఎరిగేరి రమేష్, రంగస్వామి, దేవిడ్, ఐటీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ, భూంపలిల నీలకంఠ, దిద్ది ఉసేన్, కురువ క్రిష్ణ, ఎరిగేరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి26,ప్రభాతవార్త : లోక కల్యాణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## కృష్ణానదిలో గుర్తించలేని స్థితిలో ఉన్న శవం

**పగిడ్యాల, జనవరి 26,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోట పొలిమేరలోని కృష్ణనదిలో ఒక మగశవం గుర్తించలేని స్థితిలో ఉందనీ ఎస్ఐ నాగార్జున గురువారం తెలిపారు. వయసు సుమారు 30యేళ్ల మధ ్యలో వుంటుందనీ, ఎత్తు 5.2అడుగులు, నల్లని దుస్తులు, అడ్డగీతలు, సగంకలర్ బనియన్ బ్లూకలర్, కలిగి డ్రాయర్ దరించి ఉందన్నారు. చేతులకు ఎరుపు తెలుపు దారాలు ధరించి నీటిముంపులో గల నాగేశ్వరస్వామి గుడివద్ద శవం కుళ్లిపోయి గుర్తించలేని స్థితిలో పడివుందన్నారు. కేసునమొదు చేయడం జరిగిందన్నారు. మూడు రోజుల క్రితం మృతి చెందివుండవచ్చని అచూకి తెలిసిన వారు నందికొటూ ్కరు సిఐ 9121101186, ముచ్చుమర్రి ఎస్ఐ 91211088 సెల్‌నంబర్లకు సమాచారం తెలియజేయాలనీ ఎస్ఐ నాగార్జున అన్నారు.

## నిత్యన్నదాన,గోసంరక్షణ నిధికి దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి24,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి కర్నూలు వాస్తవ్యులు డాక్టర్ బట్టు మల్లేశ్వరరెడ్డి దంపతులు రూ.1,01,116/–ల విరాళము,అదే విధంగా గోసంరక్షణ నిధికి హైదరబాద్ వాస్తవ్యులు బి.సాంబశివరావు కుటుంబ సభ్యులు రూ.1,00,116/ల విరాళమును ఇరువురు దాతలు విడివిడిగా శ్రీశైలం దేవస్థానం సహయ కార్యనిర్వహణాదికారి ఫణిదర ప్రసాద్‌కు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## వై.యస్.ఆర్.సంచార పశు ఆరోగ్య సేవను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వెలుగోడు,జనవరి 26,ప్రభాతవార్త:** పట్టణంలోని యం.పి.డి.ఓ. కార్యాలయం వద్ద డాక్టర్.వై.యస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవా వాహానాన్ని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి పశవులకు చికిత్సలు నిర్వహించేందుకు సంచార వైద్య వాహనం పరిధిలో ప్రతిచోటికి వెళ్ళి చికిత్సలు చేయడం జరుగుతుందని, తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎవరో ఏమో చెబితే నమ్మవలసిన పనిలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జైపాల్, యం.పి.పి. లాలం రమేష్, మండల ఉపాధ్యాక్షుడు నసరుద్దీన్, సంవర్ధశాఖ డి.ఈ.ధనుంజేయుడు, వైకాపా నాయకులు ఇలియాస్ ఖాన్, షంషీరుద్దీన్, జడ్సీకో–ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, ఎం.సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం

**ఆలూరు,జనవరి 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అరికెర డాబిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు 2002–2004పూర్వ విద్యార్థులు గురువారం ఆర్థిక ప్రోత్సాహం అందించారు. పూర్వ విద్యార్థులు రామలింగయ్య,గోపాల్,పరుశురాముడు,అశోక్‌లు మాట్లాడుతూ 2018 బ్యాచ్ నుండి ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ పరీక్షలలో సిఐసి,ఎంఈసి గ్రూపులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందచేస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని 2018నుండి ఈ కార క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందచేసినట్లు ప్రిన్సిపల్ హనుమంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో

## జీవో నంబర్ 1ని రద్దు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

– టీడీపీ శ్రేణులు

**బనగానపల్లెరూరల్,జనవరి26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకుమెట్ట సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి జీవో నంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని వినతిపత్రాన్ని గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చీకటి జీవోను తెస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నరన్నారు.అదే విధంగా టీడీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఈ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇటువంటి జీవోలను తీసుకురావడం జరుగుతుందన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తుంటే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వారికి పూర్తి బందోబస్తు కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రజలందరూ నమ్మి 151సీట్లు మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే ఇప్పుడు జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నరన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,నందవరం ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి,నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రచార కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,న్యాయవాది నాగేంద్రారెడ్డి,పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,వార్డుమెంబర్లు టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,జక్కు సురేష్‌బాబు,కొంగని శ్రీధర్‌యాదవ్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నారా లోకేశ్ పాదయాత్ర విజయవంతం కావాలని మసీదుల్లో 101 టెంకాయలు

– టీడీపీ శ్రేణులు

**బనగానపల్లెరూరల్,జనవరి26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో గల జెండేవాలె సాహెబ్ దర్గా నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం 101 టెంకాయలను కొట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేశ్ 400రోజులు 4వేల కిలోమీటర్లు దూరం శుక్రవారం పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు.కావునా నారా లోకేశ్ పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా సంతోషంగా వారు అనుకున్న పాదయాత్రను విజయవంతం చేయాలని నేడు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,టీడీపీ రా ష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,పక్కీరారెడ్డి,స్టోర్ ఖాసీం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,మిట్టపల్లె రామసుబ్బారెడ్డి,సురేష్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూటర్‌ను ఢీ కొట్టిన లారీ.. ఓ వ్యక్తి మృతి

**మంత్రాలయం,జనవరి 26,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం సమీపంలో ఉన్న జగనన్న కాలనీ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివరాల మేరకు నందవరం గ్రామానికి చెందినరామకృష్ణ(35) అనే వ్యక్తి మాధవరం గ్రామంనుండి తనపని ముగించుకొని చిలకలడోణ మీదుగా నందవరం గ్రామానికి స్కూటర్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ స్కూటర్‌ను బలంగా ఢీకొంది.ఈ సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న పోలీసులు స ంఘటనా స్థలానికిచేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు

**బేతంచెర్ల,జనవరి26,ప్రభాతవార్త:** రాజ్యాంగ రచన ముసాయిదా కమిటీలో కీలకపాత్ర వహించిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు నాయకులు గురువారం పూలమాలలువేసి నివాళులర్పించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాలమహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలువేసి నివాళులర్పించిన తరువాత వారు మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వల్లే నేడు ఓ గిరిజన మహిళ రాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించడం జరిగిందని పబ్బాతి రామసుబ్బయ్య,రేగిమాను చిన్నసుబ్బయ్య,మునిస్వామిలు అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో దళిత,గిరిజన,వెనుకబడిన తరగతులకు కల్పించిన ప్రాధాన్యతను నేడు ఈ వర్గాలు విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో రాణించేందుకు ఉపయోగపడుతుందని వారన్నారు.ఎంతో దార్శనికమైన చూపుతో అంబేద్కర్ రాజ్యాంగ ముసాయి కమిటీని రచించడం జరిగిందని వారు కొనియాడారు.గణతంత్ర దినోత్సవం జరుపుకునే ప్రతి కార్యాలయం,విద్యా సంస్థల్లోను కనీసం ఆరోజైనా అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలువేసి స్మరించుకునేలా ప్రత్యేక జీవోను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.వారితోపాటు పలువురు మాలమహానాడు నాయకులు ఉన్నారు.

## రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం

**హొళగుంద,జనవరి 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో ఆర్‌డిటి పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ బాబుల ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం ద్వారా రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దామంటూ గ్రామంలో తిరిగారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 26నుంచి మార్చి 26వ తేదీ వరకు ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేపడతామని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేసి రాహుల్‌గాంధీ ఇచ్చిన లేఖను అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల అధ్యక్షులు మంజునాథ్,కరెంటు గోవిందు,స్వామిదాస్,నాగేంద్ర,రాంబాబు,వినోద్ కుమార్, నిఖిల్,సుంకన్న తదితరులున్నారు.

## జలనన్న ఇళ్లకు రూ.5లక్షలు ఇవ్వాలని

**హొళగుంద,జనవరి 25,ప్రభాతవార్త :** జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1లక్ష80వేలను రూ.5లక్షలకు పెంచాలని,కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య,మండల కార్యదర్శి కాలప్పాచారిలు అన్నారు. హొళగుందలో సిపిఐ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గిడ్డయ్య మాట్లాడుతూ 2019జూలై 1న రాష్ట్రంలో 9024జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ మొదటి విడత 2019ఆగస్టు 26నాటికి 15,03,810ఇళ్లు పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప, రంగన్న,ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్ కుమార్,రైతుసంఘం నాయకుడు మౌలాసాబ్,సిపిఐ మల్లయ్య,నాయకులు సిద్దబసగౌడ్,సలాంసాబ్,సిద్దప్ప,అమీర్,ఇనాయత్, బసమ్మ,జాహిదమ్మ,వనజమ్మ, కౌసర్‌బాను తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం :** సిపిఐ కాలనీలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య ఆద్వర్యంలో సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా కాలప్పాచారి,మండల సహాయ కార్యదర్శులుగా పెద్దహ్యాట మారెప్ప,కె రంగన్నలను జిల్లా నాయకుల ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఫిబ్రవరి 2న అంతర్‌రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు

**దేవనకొండ,జనవరి 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుడిమిరాళ్ల గ్రామంలో వెలసిన దస్తగిరయ్య స్వామి ఉరుసు సందర్భంగా ఫిబ్రవరి 2వ తేదీన అంతర్‌రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న గ్రామపెద్దలు,గ్రామస్తులు గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఫిబ్రవరి 1వ తేదీలోపు రూ.100లు ఎంట్రీఫీజు చెల్లించి తమ టీం పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50వేలను అల్లే గుండాలు మరియు కుమారులు మధుసూదన్,మహానంది,గిరిప్రసాద్, బాల మద్దయ్య,రెండో బహుమతి రూ.40వేలు బంగారు పెద్దయ్యానాయుడు వైసిపి నాయకులు గుండ్లకొండ,మూడో బహుమతి రూ.30వేలు తిరుపతి వెంకటేష్ తండ్రి ధర్మరాజు,నాల్గో బహుమతి రూ.20వేలు షేక్ దస్తామియ్యా మరియు కుమారులు షేక్ రియాజ్,రహిమాన్,ఐదో బహుమతి రూ.10వేలు మల్లయ్య గారి కర్ణ తండ్రి రంగన ్న,ఆరో బహుమతి రూ.5వేలను అలకొండ కౌలుట్లయ్య తండ్రి గోవిందప్పలు అందచేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8555010315,9949633643ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థి ఎంపిక

**ఆదోనిలీగల్, జనవరి26, ప్రభాతవార్త ;** ఈనెల 25వ తేదీన కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో సీఎం కప్ సీనియర్ ్స సెలెక్షన్ ్స నిర్వహించారు. ఇందులో మొత్తం 30 మంది పాల్గొన్నారు. ఆదోని ఫిలిప్ ్స కబడ్డీ జట్టుకు సంబంధించి బి.అరుణ్‌కుమార్ ఎంపికయ్యారు. సెలక్షన్ కమిటీ భూపతి, అలాగే రవి, ఆదోని ఫిలిప్ ్స కబడ్డీ అసోసియేషన్ మెంబర్స్ ఎస్.అమర్‌ప్రకాష్, ఎస్.జయరామ్, మారెన్న, దుబ్బ, నాగరాజు, గోవిందరాజులు, రవి, గోవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి విద్యార్థులే దేశానికి రథసారధులు

**నంద్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త:** నేటి విద్యార్థులు రాబోయే రోజుల్లో దేశానికి ఉపయోగపడే సైనికుల్లా ఉండాలని 12వ వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్ పేర్కొన్నారు. పట్టణంలోని 12 వార్డులో ముల్లాన్ పేటలో ఉన్న మున్సిపల్ ఉర్దు బాలుర పాఠశాలలో 74వ గణతంత్ర దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నౌమాన్ బాష అద్వర ్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుంఆ ఇష్టంతో చదవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలంటే విద్య ఎంతో ముఖ ్యమని చదువు వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. మనకు గణతంత్ర దినం ఎలా వచ్చిందో విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులను సచివాలయ సిబ్బందిని, పేరెంట్స్ కమిటీని పిలిపించి పాఠశాల అభివృద్ధికి అందరు సహకరించాలని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. తన సొంత నిధులతో స్కూల్ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం

–ప్రతే ్యక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

– అల్లూరు సీతారామరాజు మనువడు సత్యనారాయణరాజు

**నంద్యాల విద్య, జనవరి 26, ప్రభాతవార్త:** వైసీపీ అధికారంలోకి రాకముందు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రతే ్యక హోదా సాధిస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి నేడు అధికారంలోకి రాగానే విభజన హామిలను మరిచిన ఇలాంటి ముఖ్యమంతి ఉండడం ఈరాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని ప్రతే ్యకహోదా సాధన సమితి రా ష్ట్ర అధ్యక్షులు చలపాని శ్రీనివాసులు, అల్లూరు సీతారామరాజు మనువడు సత్యనారాయణరాజులు పేర్కొన్నారు. గురువారం ప్రతే ్యకహోదా విభజన హామిల సాధనకై యువజన విద్యార్థి సంఘాలు సమరయాత్రను గణతంత్ర దినోత్సవం రోజున గురువారం నిర్వహించారు. సిపిఐ కార్యాలయం నుంచి పద్మావతినగర్ సర్కిల్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నాయకులు రంగనాయుడు, బాబా ఫకృద్దిన్, నాగ రాముడు, రఫీ, ధనుంజయుడు, లక్ష్మణ్, నిరంజన్‌లు అధ్యక్షత వహించారు. పిడిఎస్‌య రాష్ట్రప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ప్రసన్న, రాఘువేంద్ర, లెనిన్‌బాబు, రామన్న, రంగనాయుడు, నాగరాజులు ప్రసంగించారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రతే ్యక హోదాతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రతే ్యకప్యాకేజి ప్రకటించాలని డిమాండ్‌చేశారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపిని వ్యతిరేకంగా రాష్ట్ర హక్కుల కోసం అందరు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రఫీ, శ్రీనివాసులు, ధనుంజయుడు, నాగరాముడు, నిరంజన్, లక్ష్మణ్, శివ, అజీస్, ఎ క్రిస్వామి, ప్రతాప్, నవీన్, మహానంది, సురేష్, గిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి బాలికలకు రూ.10వేలవిలువచేసే పుస్తకాలు ఉచితంగా పంపిణీ

**పగిడ్యాల, జనవరి 26,ప్రభాతవార్త :** పగిడ్యాల కేజీబీవిలో గురువారం ఇంటర్‌మిడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలికలకు రూ. 10000లు విలువచేసే పుస్తకాలను మండల ఉపాధ్యాక్షురాలు అరుణమ్మ భర్త పల్లె సత్యనారాయణరెడ్డి ఎంఈఓ సుభాన్, జెడ్పీటీసి పుల్యాల దివ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. 74వ గణంతంత్ర దినోత్సవం వేడుకల జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపీపీ మద్ద మల్లేశ్వరి,సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం బాలికలకు పల్లె సత్యనారాయణరెడ్డి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసిననందుకు కేజీబీవీ ఎస్ఓ జరీనా అభినందనలు తెలిపారు.

## రక్తదానంతో ప్రాణదాతలు అవుతారు

: జడ్‌పిటిసి విరుపాక్షి

**చిప్పగిరి,జనవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నగరడోన గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ యువత–స్టార్ ఫ్రెండ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు 80మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి విరుపాక్షి హాజరై మాట్లాడుతూ గ్రామంలోని యువకులు,రక్తసహాయ బృందాలుగా ఏర్పడి రక్తం కొరత రాకుండా సకాలంలో రక్తం దొరక్క అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఏఒక్కరు ఇబ్బంది పడకుండ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్టార్ ఫ్రెండ్స్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ రక్తదాన శిబిరాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ ఫ్రెండ్స్ స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యులు అనిల్ కుమార్,రమేష్,లక్ష్మీకాంత, సుంకయ్య,మల్లికార్జున, తిప్పయ్య, బాబు,లింగారెడ్డి, కోటిరెడ్డి,భీమారెడ్డి,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.హరిప్రసాద్ యాదవ్, మంజునాథ్,గోపి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులున్నారు.

## పశుసంచార వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్యాపిలి జనవరి26(ప్రభాతవార్త):** పశు సంచార వైద్యసేవా వాహనాల ద్వార అందిస్తున్న వైద్యసేవలను సకాలంలో పశువులకు అందించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ఎమ్పిపి గోకులలక్ష్మి ్మలు కోరారు. స్థానిక పశువైద్యశాలలో గురువారం వైఎస్ఆర్ సంచార పశు వైద్యసేవా అంబులెన్స్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు వ్యాధులు వచ్చిన సమయంలో 1962 నెంబరుకు సమాచారం అందిస్తే వాహనం ద్వార పశువులను తరలించి మెరుగైన వైద్యసేవలను అందిస్తారని పేర్కొన్నారు. రైతులు, పశు పెంపకందారులు పశువులకు వైద్యసేవలను అందించడం కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం రైతుల ఇంటి వద్దకే వెళ్ళి పశువులకు వైద్యసేవలను అందించడం కోసం వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్యసేవా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని వివరించారు. అందులో భాగంగా ప్యాపిలి మండలానికి ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశువుల వైద్యం కోసం అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. వ్యాధులు సోకిన పశువులను ఆసుపత్రులకు తరలించాలంటే కష్టసాధ్యంగా మారిందని, అంబులెన్ ్స ఏర్పాటు వల్ల పశు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఏడి రమణమూర్తి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాదితో రిటైండ్ ప్రిన్సుపాల్ మృతి

**కోవెలకుంట్ల,జనవరి 26,ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాదితో రిటైండ్ ప్రిన్సుపాల్ బైసాని.జనార్ధనశెట్టి(63) గురువారము ఉదయం హైదరాబాద్‌లో మృతి చెందారు, ఈయన కోవెలకుంట్ల,ప్రభుత్వం జూనియర్ నంద్యాల ప్రభుత్వ డిగ్రీకాలేజి, అళ్లగడ్డ కాలేజిలో ప్రిన్సుపాల్‌గా పని చేశారు. అనంతకు ముందు కోవెలకుంట్ల బొమ్మిడాల డిగ్రీ కాలేజిలో కొంత కాలం పాటు సినియర్ అసిసె ంటుగా కూడా పని చేశారు. పదవీవిరమణ అనంతరము అర్య వైశ్య సంఘంలో ప్రదాన భూఇమకగా పని చేశారు. అలాగే అర్యవైశ్య సంఘానికి చైర్మన్‌గా కూడ పని చేశారు.ఇటీవల కొంత కాలం వ్యాది ముదరడము హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు,. ఈయనకు బార్య పిల్లలు ఉన్నారు,ఈయన అంతిమక్రియలు శుక్రవారము స్వస్థలమైన కోవెలకుంట్లలో నిర్వహిస్తారు.

## అక్షరాభ్యాస మహోత్సవ వేడుక

**మద్దికెర,జనవరి 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో హైస్కూల్ నందు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి హనుమంతరావు ఆద్వర్యంలో గురువారం వేద పండితుల ప్రత్యక్ష పర్యవేక్షణలో పిల్లలకు అక్షరాభ్యాస మహోత్సవం వసంత పంచమి వేడుక నిర్వహించారు. అక్షరాభ్యాసానికి గ్రామంలో దాదాపుగా వందమందికి పైగా పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు రావడం జరిగింది. విచ్చేసిన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ విద్యసాయి విద్యాసంస్థ నందు 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి పాఠశాల ఆవరణలో సరస్వతి పూజ వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ మాధవ్,ప్రిన్సిపల్ సునీతలు తెలిపారు.

## స్టార్ సొసైటి ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలు

**నంద్యాల హాస్పటల్, జనవరి 26, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నందమూరి నగర్‌లో స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోష్ అవశ ్య విద్యాలయం నందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 39వ వార్డు ఇన్‌ఛార్జ్, వైసీపీ నాయకులు టివి రమణ పాల్గొని జెండా అవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదిన పూర్తి స్వాతంత్ర్యం వచ్చిందని 73 సంవత ్సరాలు పూర్తిచేసుకొని 74వ సంవత ్సరంలోకి అడుగుపెట్టడం ఎంతో ఆనందంగా ఉన్నామంటే అనాడు దేశ నాయకులు చేసిన కృషి ఫలితమే అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను తిలకించి ఆనందభరితులయ్యారు. కార్యక్రమంలో నందమూరినగర్ వైసీపీ నాయకులు, కాంతయ్య, ఆరోగ్యమిత్ర ఓ సంపత్‌కుమార్, స్టార్ సొసైటి నిర్వాహకులు జి సుబ్బరాయుడు, వై రాజేశ్వరమ్మ, హాస్టల్ వార్డన్ కె నాగలక్ష్మీ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెటర్నరి అసిస్టెంట్‌కు తీవ్రగాయాలు

**జూపాడుబంగ్లా,జనవరి 26,ప్రభాతవార్త:** మండ్లెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెటర్నరి అసిస్టెంట్ కోలా వెంకరమణ తీవ్రగాయాలకు గురి అయ్యాడు. గురువారం రాత్రి నందికొట్కూరు నుండి తంగడంచకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురగా వస్తున్న ఐసర్ వ్యాన్ ఢీ కొనడంతో వెంకటరమణ తీవ్ర గాయాలకు గురై ప్రమాదకరంగా ఉండడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం అతనిని నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ఘనంగా మండలాలలో గణతంత్ర దినోత్సవం



**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఆలూరులో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలూరు సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఈశ్వరయ్య, ఎస్ఐ డాక్టర్ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కురువ శ్రీరాములు, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జున, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఈ శ్రీరాములు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మువ్వెన్నల జాతీయ జెండాను వారు ఎగురవేశారు. అలాగే కురువళ్లి గ్రామాల్లో ఉపాధి కూలీలు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు.



**కొలిమిగుండ్ల, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలోని వివిధగ్రామాల్లో 74వ గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. దీంతో వివిధశాఖల కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని చింతలాయపల్లె గ్రామసచివాలయం నందు ఎంపిపి నాగవేణి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డిలు జాతీయ జెండాను అవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రేడ్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌రెడ్డి, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో దీక్షిత విద్యాసంస్థల అధినేత డా. చంద్రశేఖర్‌నాయుడు, గ్రంధాలయంలో అధికారి రాజామనోహర్, ఏస్సీ పాఠశాలలో హెచ్‌ఎం సుంకన్న, పెట్నికోట ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ప్రభాకర్, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఇందిరమ్మ, చింతలాయపల్లె ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సమత ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. కొలిమిగుండ్ల ఎస్సీ పాఠశాలలో హెచ్‌ఎం సుంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మేన్ ఓబులేషు, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, క్రిష్ణవేణి, అయా గ్రామాల కు చెందిన విఅర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



**నందికొట్కూరు, జనవరి 26, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, రెవెనూ కార్యాలయంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి, యం.డి.ఓ. శోభారాణి, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలలో మరియు సచివాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.



**చిప్పగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులలో పట్టుదలను పెంచి విద్యార్థులలో దాగి వున్న ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యమని వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి జూటూరు హేమలత, పాఠశాల హెచ్‌ఎం రఘునాథ్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి గోవిందరాజు, ఎంపిటిసి ధర్మేంద్ర, వైసిపి నాయకులు మారయ్య, రాజన్న, బాలకృష్ణ, వెంకటేష్, సతీష్, సూరి, అజయ్, సంగమేశ్వర, నారి, ఉపాధ్యాయులు ఫరూక్, రంగనాయకులు, రామాంజనేయులు, జానకి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి తెచ్చిన జీఓనం.1 బ్రిటీష్ పాలనను తలదన్నేలా ఉంది : సోమిశెట్టి



**కర్నూలు న్యూసిటి, జనవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలన గతంలో భారతదేశాన్ని పాలించినటువంటి బ్రిటీష్ పాలనను తలదనేన్నలా ఉందని గతంలో 1975 ఎమర్జెన్సీలో కూడ రాష్ట్రంలో వున్న ప్రస్తుత పరిస్థితులు లేవని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నారా లోకేష్ 27వ తేది నుంచి ప్రారంభించనున్న పాదయాత్రకు రాష్ట్ర డిజిపి అనుమతుల విషయంలో వింతపోకడలా వ్యవహారిస్తున్నారని గతంలో స్వాతంత్రోద్యమ సందరర్భంలో జాతిపిత మహాత్మగాంధీ చేపట్టిన దండియాత్రకు కూడ అనాటి బ్రిటిష్ పాలకులు ఇన్ని అంక్షలు పెట్టలేదని విమర్శించారు. జగన్‌రెడ్డి ప్రజలకు మీరు చేసిన ద్రోహం గురించి చంద్రబాబు నాయుడు రోడ్‌షోలలో బయట పెట్టడంతో వెన్నులో వణుకు మొదలై జిఓనం.1ని తీసుకువచ్చారన్నారు. మీ పాలనలోని డొల్లతనాన్ని మోసాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇప్పటికే అవినీతిలో నెం.1గా తీసుకువచ్చారన్నారు. మీకు ఓటమి భయం తారాస్థాయికి చేరుకుందని ఇది మా విజయానికి సూచిక అన్నారు. అ ప్రజాస్వామికంగా మీరు తీసుకువచ్చిన జీఓను తక్షణమే ఉపసంహారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లోకేష్‌పాదయాత్రకు సంబంధించిన పూర్తి అనుమతులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని వారు తెలిపారు.



**పగిడ్యాల, జనవరి 26, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్ధార్ కార్యాలయ అవరణంలో తహశీల్దార్ బి.భారతి ఎంపిడిఓ కార్యాలయ అవరణంలో జాతీయపతాకాన్ని ఎంపిడిఓ బివి రమణ, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఓ సుభాన్, ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జున, వ్యవసాయ కార్యాలయం అవరణంలో వ్యవసాయ అధికారి ఎఓ జ్యోతికుమార్ జాతీయ పతాకం ఎగురవేశారు. పగిడ్యాల గ్రామ సచివాలయం కార్యాలయ అవరణంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, ప్రాథమిక అరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మోహన్, పడమర ప్రాతకోట ప్రాథమిక అరోగ్యకేంద్రంలో డాక్టర్ కృష్ణమూర్తి, కస్తూరిభాబాలికల పాఠశాలలో ఎస్ఓ జరీనా, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సుజన, జెడ్పీపాఠశాలలో హెచ్‌ఎం మధుసూధనరావు జాతీయ పతాకం అవిష్కరించారు. ఎపి బాలయోగిగురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో హెచ్‌ఎం కౌశల్యబాయి, నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో హెచ్‌ఎం శేఖర్, ప్రాతకోటజెడ్పీపాఠశాలలో హెచ్‌ఎం తైమూర్ భాష, లక్ష్మాపురంలో పిఎస్ సమతయశోధర, ప్రాతకోటలో పిఎస్ మహ్మద్ ఇసాన్, జాతీయ పతాకం అవిష్కరించారు. నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1లో వీరన్నయాదవ్, నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -2 లో పిఎస్ మల్లికార్జున, పాత ముచ్చుమర్రి పంచాయతీ కార్యాలంలో జావేద్, కె.ముచ్చుమర్రిలో గ్రామ సచివాలయంలో జాతీయ పతాకం ఎగురవేశారు. గణపురం గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణంలో పిఎస్ స్వేత, సంకిరేణిపల్లె గ్రామ పంచాతీ కార్యాలయంలో అవరణంలో పిఎస్ వెంకటేశ్వర్లు, జాతీయ పతాకం ఎగురవేశారు. అయాగ్రామాలలోని సర్పంచ్‌లు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అయా పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మండల ఉపాధ్యాక్షురాలు పల్లె అరుణమ్మ, సూపరింటెండెంట్ నాగరాజు, వైకాపా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, విఅర్ఓలు, గ్రామసేవకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్‌ర్లు, అయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, అయా కార్యాలయాలకు చెందిన సిబ్బంది, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



**ఆస్పరి, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో గురువారం వాడవాడల 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులలో ఘనంగా జరుపుకున్నారు. ఆస్పరిలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ రాధ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వరప్రసాద్, సొసైటీ కార్యాలయం ముందు చైర్మన్ కట్టెల గోవర్ధన్, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యాకమిటీ చైర్మన్ గోవర్ధన్, వ్యవసాయ కార్యాలయం ముందు ఏఓ మునెమ్మ, ఆసుపత్రి ముందు డాక్టర్ మోయినుద్దీన్, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ పణీంద్రకుమార్, రిజిస్ట్రర్ కార్యాలయంలో సబ్‌రిజిస్టర్ జగదీష్‌వర్మ, ఎంఆర్‌సి భవనం నందు ఎంఈఓ రాజేంద్రప్రసాద్, స్త్రీశక్తి భవనంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు కట్టెల భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నరసింహులు, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్, కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ప్రైవేట్ విజేత పాఠశాలలో కరస్పాండెంట్ మల్లేష్, నారాయణ ప్రైమ్ స్కూల్‌లో కరస్పాండెంట్ నరేష్ ఆచారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పణిందర్, ఎస్‌సి బాలుర హాస్టల్‌లో వార్డెన్ రమేష్, చిన్నహోతూరు బిసి హాస్టల్‌లో హనిమిరెడ్డిలు జాతీయజెండాలను ఎగురవేశారు. సచివాలయం-1,2 కేంద్రాల ముందు ఉద్యోగులు, సర్పంచ్ మూలింటి రాధమ్మలు జెండావిష్కరణ చేశారు. సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆయా గ్రామాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్‌లు కలిసి గణతంత్ర వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణంలో జాతీయజెండాను ఎగురవేశారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ రామాంజినేయులు, నెట్టేకల్లు స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు, వైసిపి మండల కన్వీనర్ రామాంజినేయులు, కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ సిఈఓ అశోక్‌నాయుడు, తిమ్మప్ప, ప్రకాష్, ఆలీ, డిప్యూటీ తహశీల్దార్ రమణ, ప్రధానోపాధ్యాయులు సుజాత, విఆర్‌ఓలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసిన అనంతరం జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.దస్తగిరి ఎగురవేశారు. అనంతరం దస్తగిరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య స్వేచ్ఛ వాయువులు పీల్చుకుని మనదేశాన్ని మనం పరిపాలించుకునే గొప్ప రాజ్యాంగాన్ని అమలుపరిచినా రోజునే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం సిద్దించగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన వల్ల దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాలను మొదలుకుని, కుల, వర్ణ, లింగ వివక్షతలు రూపుమాపుతూ దేశం అత్యున్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాసిన రాజ్యాంగం విద్యార్థులందరూ ఆ ఫలాలను అందుకుని ఉజ్వల భవిష్యత్తును పొంది దేశ ప్రతిష్టను అత్యున్నతస్థాయికి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం వాటిలోని హక్కులతోపాటు విధులను ప్రతిఒక్క పౌరుడు విధిగా నిర్వహించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయురాలు జరీనా బేగం, లక్ష్మణమూర్తిలు మాట్లాడుతూ ప్రతిఒక్క పౌరుడు, ప్రతిఒక్క విద్యార్థి రాజ్యాంగ విలువలు, రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని అప్పుడే విలువలతో కూడిన జీవితం అలవర్చుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.మాధవస్వామి, సి.రామచంద్రమూర్తి, యాగంటప్ప, నాగరాజు, కృష్ణారెడ్డి, స్వర్ణలత, ప్రసాదరెడ్డి, సత్యవేదం, హనీఫ్, ంరాజు నాయక్, వరలక్ష్మి, యోగ టీచర్ వెంకటయ్య, పాఠశాల సిబ్బంది బాషా, జాకీర్, ఛాత్రోపాధ్యాయునిలు శిరీషా, సారా, సాబేర, జ్యోతి, సువర్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



**పత్తికొండ, జనవరి 26, ప్రభాతవార్త :** పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సబ్‌జైలులో సబ్‌జైలు ఇంచార్జ్ చంద్రమౌళి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మోహన్‌దాసు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నారాయణదాస్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి రియాజ్‌భాషా, ట్రెజరీ కార్యాలయంలో ట్రెజరీ అధికారి వెంకటేశ్వర్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వేణు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విష్ణుప్రసాద్, డిఎస్పీ కార్యాలయంలో సిఐ మురళీమోహన్, ఐసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రంగనాథ్, సిపిఐ కార్యాలయంలో రామచంద్రయ్య, టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు శ్రీనివాసగౌడ్, మార్కెట్‌యార్డులో మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, కార్టెస్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహానీయులు చేసిన సేవలను కొనియాడారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేశారన్నారు. మహానీయుల అడుగుజాడల్లో విద్యార్థులు, యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొనా న్నరు.లా









**హొళగుంద, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎంపిడిఓ, పంచాయతీ, తహశీల్దార్, సొసైటీ కార్యాలయాల్లో ఎంపిడిఓ దాసునాయక్, సర్పంచ్ చలవాది రంగమ్మ మరియు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, తహశీల్దార్ హుసేన్‌సాబ్ మరియు ఆర్ఐ దినోజ్‌కుమార్, సొసైటి చైర్మన్ మేలిగిరి మల్లికార్జున మరియు వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, నీలకంఠలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగకర్తలను స్మరించుకుని వారి బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేద్దామన్నారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మగాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలవాది రంగమ్మ, ఎంపిపి నూర్జహాన్, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపిపి తనయుడు ఈసా, సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే వందవాగిలి గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ భర్త శేషన్న జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గోవిందు, వైసిపి నాయకులు మేలిగిరి, జయన్న, ఎంపిటిసి లక్ష్మీకాంత్‌రెడ్డిలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు.



**హాలహర్వి, జనవరి 26, ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జున, రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయాధికారి శివశంకర్, వెలుగు కార్యాలయంలో ఏపిఓ శివన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తిమ్మన్న, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఈరన్న, జడ్‌పిహెచ్ స్కూల్ నందు ఆంజనేయులు చేతుల మీదుగా జెండావిష్కరణ చేశారు. అలాగే మండల పరిధిలోని పచ్చారపల్లి పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ వన్నూరు స్వామి త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేష్ యాదవ్, పచ్చారపల్లి భగత్‌సింగ్ యూత్ అధ్యక్షులు జనార్ధన్‌లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య సాధించడంలో మహానీయులు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్‌లు, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీనరసమ్మ, ఆయా లక్ష్మీ, ఆశావర్కర్ రంజాబి, పాఠశాల మాజీ చైర్మన్ శంకర్‌గౌడ్, భగత్‌సింగ్ యూత్ సుధాకర్, రంజాన్, శివకుమార్, ఫకృద్దీన్, భీమేష్, రమేష్, వీరేష్, మధు, అంజి తదితరులు పాల్గొన్నారు.



**మద్దికెర, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, సచివాలయాల ముందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వారి వృత్తి పట్ల కర్తవ్య మార్గంలో పయనించడం ద్వారా సమాజాన్ని తీర్చిదిద్దగలమని ప్రతి గ్రామాన్ని శక్తివంతం చేయగల శక్తి ప్రతిఒక్కరిలో ఉందన్నారు. అంకితభావంతో గంభీరథతో మన విధులు నిర్వర్తించినట్లయితే గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దగలమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఇరిగేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపిపి డిఎస్ అనిత యాదవ్, సర్పంచ్ సుహాసిని, ఉప సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఈఓపిఆర్‌డి మద్దిలేటి, ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.



**ఆదోని, జనవరి 26, ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతి ఇంటర్‌నేషనల్ పాఠశాలలో గణతంత్ర(రిపబ్లిక్ డే) దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ మెంబర్ ఆది కృష్ణమ్మ గుడిసె పాల్గొన్నారు. ముందుగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతావణి మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1950జనవరి 26న ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతో పాటు భారతీయ జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారన్నారు. నాటి నుండి భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి పాఠశాల డైరెక్టర్ గుడిసె రామలింగప్ప, రామకృష్ణ, గుడిసె శ్రీరాములు, ప్రిన్సిపల్ గుడిసె రాజేశ్వరి, టిడిపి మాజీ ఎంపిపి మురళీ, కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, హుసేని, సాదిక్‌వలి, గిరిధర్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ 240కోట్లతో పశుఅరోగ్య సేవ మొబల్‌వాహనాలు



**కోవెలకుంట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** మనుషులకు నిత్యము వెన్నంటి ఉండి తోడుగా ఉండేవి పశువులే వాటిని సంరక్షించుకోవాలని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సంజామలల్లో సంచార పశుఅరోగ్యసేవ మొబల్ వాహనము అయన జెండా ఊపి లాంచనంగా ప్రారంబించారు. ఈసందర్బముగా యంయల్ఎ మాట్లాడుతూ అదినుండి మనుషులకు చేదోడు వాదోడుగా ఉండేవి పశువులేని అయితే ఇటీవల పరిజ్ఞానము పెరగము పశు సంపదను మనుషులు విస్మరిస్తున్నారని చెప్పారు. అలాంటి పశువులను సంరక్షించుకోవాల్సిన బాద్యత మనందరిపైన ఉందని చెప్పారు. అందుకే మా ప్రభుత్వము రూ 240కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా పశుఅరోగ్య సేవ సంచార మొబల్ వాహనాలు ఏర్పాట్లు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గమునకు రెండు సంచార అంబులెన్సులను అందుబాటులోకి తెచ్చిన ఘనత మా ముఖ్యమంత్రికి దక్కిందని చెప్పారు. ఈసంచార వైద్య సేవలను ప్రతి రైతు నియోగించుకుని పశుసంపదను కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో కెడిసిసిబి డైరెక్టరు గుండసూర్యప్రకాశ్‌రెడ్డి, మార్కెట్ యాడు మాజీ చైర్మన్ కిరణకుమారు, మండల ఉపాధ్యక్షులు చిన్నబాబు, తహశీలుదరాఉ మల్లికార్జునరావు, యంపిడిఓవిజయకుమారెడ్డి, పశువైద్యశాఖ ఎడి మోహనరావుతదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మారెమ్మ దేవత విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట



**దేవనకొండ, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలోని పి కోటకొండ గ్రామంలో గురువారం మారెమ్మ దేవత విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహకులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మద్య వైభవంగా జరిగింది. నూతన ఆలయ నిర్మాణానికి విశేష కృషి చేసిన కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, ఆలూరు టిడిపి ఇంచార్జ్ ఇంచార్జ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కోట్ల రాఘవేంద్రరెడ్డిలు ముక్యఅతిథులుగా పాల్గొన్నారు. గ్రామస్తులు, టిడిపి నాయకులు వారికి మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. నూతన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి దేవత విగ్రహావిష్కరణ, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన దాతలకు కోట్ల సుజాతమ్మ వారికి ప్రత్యేకంగా దుశ్శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు సుఖసంతోషాలతో ఐక్యమత్యంగా కలిసిమెలసి ఉండాలని, గ్రామాభివృద్ధికి తనవంతు కృసి చేస్తామన్నారు. స్థానిక, జొన్నగిరి ఎస్ఐలు భూపాలుడు, రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి మండలంలోని బుర్రకుంట, కప్పట్రాళ్ల, నల్లచెలిమిల, పి కోటకొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, మల్లేపల్లి సుంకన్న, మాలిక్ భాషా, రాందాస్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, బండ్లయ్య, రాజాసాహెబ్, పెద్దయ్య, వల్లే వెంకటేష్, అంజనేయ, కర్రెక్క, రామలింగడు, చిట్యాల రామాంజనేయులు, ముని రంగడు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



**దేవనకొండ, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక విబిఆర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సుభాన్ గురువారం ప్రభాతవార్తకు తెలిపారు. పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలతో పాటు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సుభాన్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతి దేవిని గురువుగా భావించి గురువారం మాస వసంత పంచమి రోజున చిన్నారులకు సరస్వతి మాత ఆశీస్సులు అందించాలని సంకల్పంతో పాఠశాలలో చదివే చిట్టి చిన్నారులకు వేద పండితులచే శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయించామని అన్నారు. అక్షరాభ్యాసం చేయడం వల్ల చిన్నారులకు సరస్వతి అనుగ్రహంతో సమృద్ధి, మేధా, సదాలోచన, అసాధారణ ప్రతిభా, ధారణ, ప్రజ ఒ, స్ఫురణా లభిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయని ఈశ్వరయ్య శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టి చిన్నారులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హరీష్, మనోహర్, వినయ్‌కుమార్, మౌనిక, అనసూయ, రంగవేణి, గౌసియా పాల్గొన్నారు.

## మద్దికెరకు ప్రశంసపత్రాల పంట



ప్రశంసపత్రం అందుకుంటున్న తహశీల్దార్ నరసింహమూర్తి

**మద్దికెర,జనవరి 26,ప్రభాతవార్త :** మద్దికెర మండలానికి ప్రశంస పత్రాల పంట పండిందని చెప్పవచ్చు. 74వ గణతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా జిల్లాలోని మండల ఎంపిడిఓ నరసింహమూర్తి మండల పరిషత్‌లో వివిధ విభాగాల శాఖలను ముందుండి నడిపించి ప్రభుత్వ సేవలను ప్రజల ముందు ఉంచడంలో ఉద్యోగస్తులను ప్రజలను మమేకం చేసుకుని ఉత్తమ ఫలితాలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు చేతల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బండమీద రాజకుమార్ కూడా ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకోవడం జరిగింది.

## బెస్ట్ సీనియర్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్న సువర్ణలత



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న సువర్ణలత

**పత్తికొండ,జనవరి 26,ప్రభాతవార్త :** జిల్లాలోనే బెస్ట్ సీనియర్ అసిస్టెంట్ అవార్డును పత్తికొండ మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సువర్ణలత అందుకున్నారు. 2022-23సంవత్సరానికి గాను కార్యాలయ పరితీరులో సక్రమంగా విధులు నిర్వర్తించి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు సేవలందించినందుకు సీనియర్ అసిస్టెంట్ సువర్ణలతకు గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు నగరంలోని పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా సువర్ణలత అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న సువర్ణలతకు జిల్లా,మండల పరిషత్ కార్యాలయల అధికారులు, సిబ్బందితో పాటు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## తహశీల్దార్‌కు ఉత్తమ సేవా అవార్డు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ కుమారస్వామి

**ఆస్పరి,జనవరి 26,ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో తహశీల్దార్ కుమారస్వామి ఉత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ సేవకుడిగా గుర్తించి జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు,జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డిలు తహశీల్దార్ కుమారస్వామికి ఉత్తమ సేవ అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డు అందుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే తంగరడోన విఆర్ఓ రామాంజనేయులు,శంకరబండ గ్రామ సచివాలయ సర్వేయర్ సురేష్‌లు అవార్డులు అందుకున్నారు. తహశీల్దార్ కుమారస్వామిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. తహశీల్దార్‌కు అవార్డు రావడం పట్ల విఆర్ఓలు,ఉద్యోగులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ఎంపిడిఓ గీతావాణి



**ఆదోని రూరల్,జనవరి 26,ప్రభాతవార్త**

ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ఎంపిడిఓ గీతావాణి అవార్డు అందుకుంది. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలులో జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు చేతుల మీదుగా మండల అభివృద్ధి అధికారి గీతావాణి ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఎంపిడిఓ గీతావాణి ఉత్తమ అవార్డును అందుకోవడంతో ఎంపిడిఓ కార్యాలయ అధికారులు,సిబ్బంది,పలువురు నాయకులు,మండల ప్రజలు అభినందించారు. అదేవిధంగా జాలిమంచి ఆర్‌బికె నుండి విఏఏ రాజు అవార్డు అందుకున్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,జనవరి26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎగురవేశారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఆంగ్లేయుల దాస్య శుంఖలా నుంచి విముక్తి పొంది భారతదేశంలో జీవించే ప్రతిఒక్క పౌరుడికి స్వేచ్ఛగా జీవించడానికి ఎంతో మంది మేధావులు అంకితభావంతో భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన జనవరి 26 అని అందుకే భారతదేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అలాంటి రాజ్యాంగం నేటికి అమలవుతుందని రాజ్యాంగం ఉల్లంఘించిన వారి మీద చట్టాలు కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.బనగానపల్లె పట్టణంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్‌కు నేడు ఉత్తమ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అదే స్ఫూర్తితో అందరు కలిసికట్టుగా పనిచేస్తే సాధించలేనిదంటూ ఏది ఉండదన్నారు.అదే విధంగా పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు కూడా ఎంతో శ్రమతో వారి విధులను నిర్వహిస్తున్నారని వారు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.అనంతరం బనగానపల్లె నియోజకవర్గ ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలియజేశారు.

## జగనన్న సంక్షేమపథకాల ముందు మీ యాత్రలను ప్రజలు నమ్మరు

### -పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,జనవరి26,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాల ముందు మీ యాత్రలను ప్రజలు నమ్మరని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని అల్లుగుండు గ్రామంలో గురువారం గ్రామనాయకులు శ్రీరాంరెడ్డి నూతనగృహ ప్రవేశ పూజా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ వైపు తెదేపా,మరోవైపు జనసేన వారు యాత్రల పేరుతో జనంలోకి వస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజలంతా సంక్షేమపథకాలు తీసుకుంటూ రాజన్న బిడ్డగా జగనన్నను తమ గుండెల్లో పెట్టుకుంటుంటే వారు ఎలాగైనా ప్రజలకు మాయమాటలతో మోసం చేయవచ్చని అనుకుంటున్నారన్నారు.ప్రజలు మీ చేతుల్లో మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు.కరోనా కష్టకాలంలో, విపత్తుల్లో జగనన్న ఈ రాష్ట్రంలో ఏ విధమైన పాలన అందించారో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.ఏ పథకాన్ని ఆపకుండా కొనసాగించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మెన్ కోట్లహర్షవర్ధన్‌రెడ్డి,మండల వైకాపా నాయకులు,బూరుగల సర్పంచ్ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



అల్లుగుండులో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో గ్రామనాయకులు శ్రీరాంరెడ్డి కుటుంబసభ్యులు

## మండలంలో సాగు త్రాగు నీటికి ఇబ్బంది లేదు



**వెలుగోడు,జనవరి 26,ప్రభాతవార్త:** మండలంలో రైతులు, స్థానికులు సాగు మరియు తాగు నీటికి ఎలాంటి ఇబ్బంది పడవలసిన పనిలేదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో జేఎల్‌జి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రేగడగూడూరు సొసైటి పరిధిలో 46 జెఎల్‌జి గ్రూపులకు రూ.90లక్షల ఋణాలు పంపిణి చేస్తున్నామని తెలిపారు. సాగు నీటికి లోటు లేకుఉండా చేయడం తన ఆశయమని, మండలంలో 100శాతం పంటను విక్రించడానికి తోడ్పాటు అంధించానని, సిసి.రోడ్లు, సచివాలాల నిర్మాణం, వేల్పనూరులో 30 పడకల ఆసుపత్రి, వెలుగోడులో నాలుగు కోట్లతో ఆసుపత్రికి నిర్వహించామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అంధించామన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.లాలంరమేష్, రేగడగూడూరు సింగిల్ విండో ఛైర్మన్ బన్నూరు విజయలక్ష్మి, కె.డి.సి.సి.డైరెక్టర్‌వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ సెలక్షన్స్‌లో అరుణ్‌కుమార్ ఎంపిక



**ఆదోని,జనవరి 26,ప్రభాతవార్త :** రెండ్రోజుల క్రితం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు సిఎం కప్ సీనియర్స్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 30మంది పాల్గొన్నారు. ఆదోని ఫిలిప్స్ కబడ్డీ జట్టుకు సంబంధించి బి అరుణ్‌కుమార్ ఎంపిక కావడం జరిగింది. సెలక్షన్ కమిటీ భూపతికి అలాగే రవికి ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ మెంబర్స్ ఎస్ అమర్‌ప్రకాష్,ఎస్ జయరాం,మారెన్న,దుబ్బ నాగరాజు, గోవింద రాజులు,రవి,గోవిందులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ఇద్దరు ఉత్తమ అధికారులు





**అవుకు,జనవరి26,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారుల జాబితాల్లో ఈ ఏడాది అవుకు మండలం నుండి ఇద్దరు అధికారులు ఎంపికయ్యారు.పోలీస్‌శాఖ నుండి ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,వ్యవసాయశాఖ నుండి వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు ఎన్నికయ్యారు.వీరిద్దరికి 74వ గణతంత్ర వేడుకుల సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అదే విధంగా ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,ఈ.ప్రసాదరావు యొక్క సేవలను కొనియాడారు.వీరు ఉత్తమ అధికారులుగా ఎన్నిక అవ్వడం పట్ల ఆయా శాఖల సిబ్బంది,ప్రజాప్రతినిధులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 'వెల్ఫేర్ అసిస్టెంట్‌కు ఉత్తమ ప్రశంశాపత్రం ..'

**కొలిమిగుండ్ల, జనవరి 26, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల గ్రామసచివాలయం-2 నందు వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయోల్‌కు ఉత్తమ సేవా ప్రశంశాపత్రం లభించింది. ఈ మేరకు గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ, ఎస్పీ కె.రఘువీరారెడ్డిల చేతుల మీదుగా ఈ ఉత్తమ సేవా పత్రాన్ని ఇజ్రాయోల్ అందుకున్నారు. దీంతో ఎంపిడిఓ సుబ్బరాజు, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



కలెక్టర్‌తో ప్రశంశా పత్రం అందుకుంటున్న ఇజ్రాయోల్

## కానిస్టేబుల్,హెడ్‌కానిస్టేబుల్‌కు ఉత్తమ అవార్డులు





**కోవెలకుంట్ల,జనవరి 26,ప్రభాతవార్త :** ఉత్తమ పనులు కనబరచిన కానిస్టేబుల్,అలాగే హెడ్‌కానిస్టేబుల్‌లకు యస్‌పిరఘువీరారెడ్డి, విజయవాడలో ఇంటెలిజెన్సీ (ఎడిజిపి) అవార్డులును అందించారు. గణతంత్రము దిన్సోవమును పురస్కరించకుని కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌లో విదులు నిర్వమిస్తున్న మాలిక్‌కు నంద్యాల జిల్లా యస్‌పి రఘువీరారెడ్డి, అవార్డును అందించగా అలాగే కోవెలకుంట్ల స్పెషల్ బ్రాంచీలో హెడ్ కానిస్టెబుల్‌గా విదులు నిర్వహిస్తున్న రసూల్‌కు విజయవాడలో అడిషనల్ డైరెక్టరు జనరల్ అఫ్‌పోలీసు ఇంటెలిజెన్సీ(ఎడిజిపి) సీతారామాంజనేయులు ఉత్తమ సేవా పురస్కారము పత్రము అందించారు.

## గృహనిర్మాణశాఖ ఎఈకి అవార్డు



**కోవెలకుంట్ల,జనవరి 26,ప్రభాతవార్త**

ఇండియాకు పూర్తి స్వాతంత్రము వచ్చిన రోజైన రిపబ్లిక్‌డే రోజు ప్రతి ఏడాది అ సంవత్సరములో ప్రభుత్వం శాఖలో ఉత్తమ ప్రతిభ సేవలు కనబరచిన వారికి కలెక్టరు అవార్డు అందిస్తారు. అందులో బాగంగా ఈ ఏడాది గృహనిర్మాణ శాఖ తరుపున ఎఈ రామసుబ్బన్నకు కలెక్టరు అవార్డు అందించారు. గృహనిర్మాణ శాఖ లోచాలా కాలం పాటు కోవెలకుంట్ల సబ్‌డివిజన్‌లో ఎఈగా పని చేసి ఇటీవలే నంద్యాల అఫీసుకు డిప్‌టేషన్ మీద వెల్లిన రామసుబ్బన్న నంద్యాల కలెక్టరు మనజీర.జిలానీ ఉత్తమ ఎఈగా అవార్డును అందించారు. రామసుబ్బన్న తన డ్యూటి అదికముగా కోవెలకుంట్ల సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లో పని చేశారు. ఈయన తాను డ్యూటి చేసిన అన్ని మండలాల్లో లబ్దిదారులతో మమేకమై వివాదరహితుడగా పేరు సంపాదించాడు. అందుకే ప్రభుత్వం ఈయన సేవలను మెచ్చి ఘనతంత్ర దినోత్సవమును పురస్కరించకుని గురువారము కలెక్టరు రామసుబ్బన్నరు ఉత్తమ ఎఈగా అవార్డుతో పాటు ప్రసంశా పత్రమును అందించారు.

## సంఘమిత్ర అనాధ శరణాలయంలో చిన్నారులతో జిల్లా కలెక్టరు



**నంద్యాల విద్య, జనవరి 26, ప్రభాతవార్తః** గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురష్కరించుకొని పట్టణంలోని చామకాల్వ సమీపంలో ఉన్న సంఘమిత్ర అనాధ బాలుర అవాస కేంద్రాలు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు సందర్శిచారు. గణతం త్ర వేడుకల అనంతరం సంఘమిత్ర నిరాశ్రయుత బాలుర అవాస్‌కేంద్రంలో విద్యార్థులతో కలెక్టరు ఆత్మీయంగా సంభాషించారు. పిల్లలనుద్దేశించి కలెక్టరు మాట్లాడుతూ బాగ చదవి భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థుల మనోభావాలను ప్రశ్నించగా ఒక దేశ సైనికుడు కావాలని, మరోకరు సివిల్ ఇంజనీరు కావాలని, కలెక్టరు, ఎస్పీ, డాక్టరు, అగ్రికల్చర్ అధికారి, మరోక విద్యార్థి వ్యవసాయదారున్ని కావాలని రక రకాల అభిప్రాయాలు విద్యార్థులు కలెక్టరుకు నివేదించారు. రోజువారి దినచర్య కార్యక్రమాల గురించి కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత పదవులను అలంకరించాలని సూచించారు. పట్టుదలతో చదివి ఏదైనా ఒక గమ్యాన్ని నిర్దేశించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని పిల్లలకు హితబోధ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున పిల్లలతో ముచ్చటించడం ఎంతో సంతోషంగాను ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డిఓ శ్రీనివాసులు, కమిషనరు రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సబ్‌జైల్ కానిస్టేబుల్ రాజశేఖర్



**పత్తికొండ,జనవరి26,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని సబ్‌జైల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రిపబ్లిక్ డేను పురస్కరించుకుని కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేతుల మీదు ప్రశంసా పత్రం అందుకున్నారు.రాజశేఖర్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడంతోపాటు విధుల పట్ల అంకితభావంతో పనిచేయడంతో ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది.రాజశేఖర్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడంతో పత్తికొండ సబ్‌జైల్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌలితోపాటు కానిస్టేబుళ్లు భాస్కర్‌నాయక్,దస్తగిరిలతోపాటు తోటి సిబ్బంది రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.సబ్‌జైల్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌలి మాట్లాడుతూ రాజశేఖర్ భవిష్యత్‌లో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలతోపాటు అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాక్షించారు.అలాగే ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సావిత్రిదేవి,సూపర్‌వైజర్ విజయలక్ష్మిలు కూడా కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## అంగన్వాడీ కార్యకర్తకు కలెక్టర్ ప్రశంసాపత్రం



ప్రశంశ పత్రం అందజేస్తున్న కలెక్టర్

**నందికొట్కూరు,జనవరి 26,ప్రభాతవార్త:** జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురష్కారించుకొని పట్టణంలోని 27వ అంగన్వాడీ కేంద్ర కార్యకర్త జి.పుష్పలతకు నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని శామూల్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గురువారం నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఐ.సి.డి.యస్. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతిదేవి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల తహశీల్ధార్,ఎంపీడీవోకు ఉత్తమ అధికారులుగా ఎంపిక



ఉత్తమ తహశీల్ధార్‌గా ప్రశంసాపత్రం

**గోనెగండ్ల జనవరి 26 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల తహశీల్ధార్ వేణుగోపాల్,ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ ఉత్తమ అధికారులుగా ఎంపిక చేశారు.దీంతో ఆయా కార్యాలయాలలో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని వారన్నారు.

## ఏడుసార్లు ఉత్తమ పురస్కారం అందుకున్న మహ్మద్



**కౌతాళం, జనవరి26, ప్రభాతవార్త ;** మండలంలోని హాల్వి, కామవరం, ఉరుకుంద గ్రామాల్లో పశువైద్యసేవలు అందించిన సబార్డినేట్ మహమ్మద్‌కు గురువరాం ఉత్తమ పురస్కారం అవార్డు లభించింది. గత ఏడు సంవత్సరాల నుంచి ఏడుసార్లు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు. నా సేవలను గుర్తించి నాపై అధికారికి సదా వారికి నేను రుణపడి ఉంటానని మహ్మద్ తెలిపారు. ఉత్తమ పురస్కార అవార్డు జేడీ రమణయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ చేతులమీదుగా సబార్డినేట్ మహ్మద్ అందుకున్నారు. గత సంవత్సరాల కొద్దీ గ్రామాల్లో పశువులకు ఉత్మ వైద్యసేవలు అందిస్తూ రైతులకు ఎన్నో సలహాలు, సూచనలు ఇస్తూ ఉత్తమ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పశువైద్యసేవలు చేస్తూ మరెన్నో పురస్కారాలు మహ్మద్ అందుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశరు.

## మండలానికి మూడు అవార్డులు





**బేతంచెర్ల,జనవరి26,ప్రభాతవార్త:**

మండలంలోని రెవెన్యూ,పోలీస్,విద్యుత్‌శాఖలో పనితీరును ప్రశంసిస్తూ నంద్యాలలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆయా శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలను,అవార్డులను అందజేశారు.పోలీస్‌శాఖ మండలంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టి లోక్‌అదాలత్‌లో అధిక కేసులను పరిష్కరించడంతోపాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టడం జరిగిందని అలాగే సైబర్ కేసులో నైజీరియన్లను అరెస్ట్ చేసినందుకుగాను పోలీసు పనితీరును ప్రశంసిస్తూ సీఐ ప్రీతమ్‌రెడ్డికి కలెక్టర్ ప్రశంసాపత్రం,అవార్డును అందజేశారు.అలాగే రెవెన్యూశాఖలో భూ సమస్యలను,ఇతర రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చేయడంతో అవార్డు అందుకున్నట్లు తెలిపారు.అలాగే విద్యుత్‌శాఖలో పట్టణ ఏఈ వలి విద్యుత్ సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడం,తలెత్తే విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారని ప్రశంసిస్తూ అవార్డును అందించినట్లు విద్యుత్‌శాఖ సిబ్బంది తెలిపారు.ఆయా శాఖల సిబ్బంది వారి ఉన్నతాధికారులకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.